క్లుప్తంగా

దోమల మందు పిచికారీ

ఎస్.రాయవరం : గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా పంచాయతీ సిబ్బంది నిత్యం జాగ్రత్తలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న సూచించారు. జంట పంచాయతీలైన రేవుపోలవరం , కొత్త రేవుపోలవరం సర్పంచ్‌లు చోడిపల్లి అనూరాధ, మల్లే లోవరాజు విజ్ఞప్తి మేరకు పెనుగొల్లు పీహెచ్‌సీ సిబ్బంది సూచనలతో పంచాయతీ సిబ్బంది సోమవారం దోమల మందు పిచికారి చేశారు. దోమల మందు పిచికారి చేసినప్పటికీ రోగాల తీవ్రత తగ్గే వరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని వైస్ ఎంపీపీ అప్పన్న వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లే లోవరాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ రావు, పెనుగొల్లు పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనిదినాలు పెంచాలి



గోవిందపాలెంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న దేముడునాయుడు

రాంబిల్లి : ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు, కూలీ రేటు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి జి. దేముడునాయుడు డిమాండు చేశారు. గోవిందపాలెం సోమవారం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. కుటుంబానికి 200 పనిదినాలు కల్పించి, రోజుకు రూ. 600 కూలి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, నారాయణరావు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు అవసరం

మునగపాక : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి వినోద్‌కుమార్ కోరారు. మండలంలోని నరేంద్రపురంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అనారోగ్యం సంభవించినా అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. తాజా ఆహారంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారం శ్రేయస్కరమన్నారు. కాగా శిబిరాన్ని వైస్ ఎంపీపీ బోజా లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోజా వెంకట శ్రీనివాసరావు, సీహెచ్‌వో దేవి, ఏఎన్‌ఎం మంగతల్లి, ఆశ కార్యకర్త మేనక పాల్గొన్నారు.


'మండే' ఎండలు



నిర్మానుష్యంగా మునగపాక మెయిన్‌రోడ్డు

మునగపాక: కొద్ది రోజులుగా వేసవి తాపంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడిమి ఒక్కసారిగా పెరిగిపోవడంతో పిల్లలు, పెద్దలు అవస్థలు పడుతున్నారు. వేడి గాలులు వీస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తమ పొలం పనులు వేగంగా ముగించుకొని ఇంటి ముఖం పడుతున్నారు. సోమవారం ఉదయం 11 గంటలు దాటాక ఎండ వేడిమికి ప్రజల సంచారం తగ్గిపోయింది. దీంతో మునగపాక మెయిన్‌రోడ్డు నిర్మానుష్యంగా మారింది. సాయంత్రం 4 గంటల వరకు ఎండ వేడిమి కొనసాగింది.

న్యాయంపూడిలో తాటాకిల్లు దగ్ధం



దగ్ధమైన తాటాకిల్లు

నక్కపల్లి: మండలంలోని న్యాయంపూడిలో ఆదివారం అర్ధరాత్రి కాకడ సింహాద్రికి చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. అగ్నిప్రమాదం సంభవించడంతో ఇంట్లో ఉన్న దుస్తులు, నిత్యావసర సరుకులు, కూలి పని చేసుకుని సంపాదించిన కొద్దిపాటి నగదు వంటపాత్రలు, ఫర్నిచర్ సర్వం కాలి బూడిదవ్వడంతో బాధితుడు కాకాడ సింహాద్రి కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. వ్యవసాయ కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తున్నామని, అర్ధరాత్రి మంటలు అంటుకోవడంతో భయంతో బయటకు పరుగులు తీశామని బాధితులు తెలిపారు. ఆర్థిక స్తోమత లేని కారణంగా పెంకుటిల్లు నిర్మించుకోలేకపోయామని కట్టుబట్టలతో మిగిలిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంది.

సమన్వయంతో పంచాయతీల ప్రగతి



కోటవురట్లలో ర్యాలీ చేస్తున్న జెడ్పీటీసీ ఉమాదేవి, అధికారులు



మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావును సత్కరిస్తున్న దృశ్యం



వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజును సత్కరిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కోటవురట్ల : పంచాయతీరాజ్ సంస్థలు సక్రమంగా పనిచేయడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి అన్నారు. మండలంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గ్రామ సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ర్యాలీ చేశారు. ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ ఉమాదేవి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను పల్లెల అభివృద్ధికి ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థ 1992లో ఏర్పాటై 1993 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ వి.రాంబాబు, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ సర్పంచ్‌లను ఆమె సత్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు సమస్యల పరిష్కారంతో పా టు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాల న్నారు. ఎంపీడీవో రవికుమార్ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీజయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, ఈవోఆర్డీ ఈశ్వరరావు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి

మునగపాక : మునగపాక గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా మునగపాక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అప్పారావును వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మునగపాక గ్రామానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీ తనం ఉండాలి

నక్కపల్లి: స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలు సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు స్థానిక సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎంపీడీవో సీతారామరాజు అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దివస్‌ను పురస్కరించుకుని మండలంలో 27 మంది సర్పంచ్‌ల్లో 9 మందిని 1,2,3 కేటగిరిలుగా ఎంపిక చేసి సన్మానించారు. సర్పంచ్‌లతోపాటు ఎంపీటీసీలను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర ఎంతో కీలకమన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజానీకం సమస్యలు సత్వరం పరిష్కారమవుతున్నాయన్నారు. పంచాయతీల్లో సమావేశాలు, గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి ప్రజామోదం కోరాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, ఈశ్వరరావు పాల్గొన్నారు. ఎంపిక చేసిన సర్పంచ్‌లను దుశ్శాలువతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సర్పంచ్‌లు చినపేర్రాజు, కాళ్ల శ్రీను, కొండలరావు, రాజేష్, మునలయ్య,వరహాలు, మున్సీసా, సురేష్‌వర్మ, భార్గవ్, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, పక్కుర్తి రమణ, తంగెళ్లకృష్ణ, గొర్ల గోవిందు, నిట్ల గోవిందు, కొల్నాటి బుజ్జి పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : గ్రామాల్లో సుపరిపాలన అందిస్తూ ఉత్తమ పంచాయతీలుగా అవార్డులకు ఎంపిక కావడం అభినందనీయమని ఎంపీపీ కోన లోవలక్ష్మి అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన 15 పంచాయతీల సర్పంచ్‌లకు ధ్రువీకరణపత్రాలు ఎంపీపీ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీరు, ఇతర సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌ల పనితీరు అభినందనీయమన్నారు. ఎస్.రాయవరం, సర్వసిద్ధి, లింగరాజుపాలెం, ఉప్పరాపల్లి, వాకపాడు, జేవీపాలెం, వేమగిరి , భీమవరం, కొరుప్రోలు, కొత్తరేవుపోలవరం, రామయ్యపట్నం, పెట్టుగోళ్లపల్లి, చిన గుమ్ములూరు , పేటసూఇపురం, పెదఉప్పలం పంచాయతీలు అవార్డులకు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, కోశెట్టి వెంకటరమణ, మల్లే లోవరాజు, శానాపతి శ్రీరాములు, దారబోయిన పద్మ, కొరపాటి గోపాలం, గరగా నూకరాజు, అబ్బాయిదొర పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయితీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరీల్లో ప్రతిభ, విశేష సేవలు అందించిన వారికి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, జెడ్పీటీసీ సర్మాల కుమార్, ఎంపీపీ భర్త, వైఎస్సార్‌సీపీ నాయకులు కోన బుజ్జి పాల్గొన్నారు.



ఎంపీపీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ భూపతి అప్పారావు



అచ్యుతాపురంలో అవార్డు అందజేస్తున్న దృశ్యం

సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు

- సుపరిపాలన, పేదరిక నిర్మూలనలో ఆదర్శం
- మండలంలో ఇద్దరు సర్పంచ్‌లకు ప్రభుత్వ అవార్డులు
- కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం



మైలపల్లి శ్రీనివాసరావు సర్పంచ్, పెద తీనార్ల



పల్లా నాగమణి సర్పంచ్, ఎస్.నర్సాపురం

నక్కపల్లి : సచివాలయ వ్యవస్థ ఏర్పాటైన తర్వాత గ్రామాల్లో సుపరిపాలన అందించడం, పేదరిక నిర్మూలనకు కృషి చేసి ఆదర్శవంతంగా నిలిచినందుకు నక్కపల్లి మండలంలో ఇద్దరు సర్పంచ్‌లు ప్రభుత్వ పురస్కారానికి ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ దివస్‌ను పురస్కరించుకుని మండలంలో పెద తీనార్ల సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, ఎస్.నర్సాపురం సర్పంచ్ పల్లా నాగమణి ఈ పురస్కారాలకు ఎంపిక కావడంతో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి వీరిద్దరిని దుశ్శాలువ, ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. పెదతీనార్ల సర్పంచ్ శ్రీనివాస్ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సచివాలయ సేవలను ఎక్కువ మంది వినియోగించుకునేలా అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో అర్జీలు పెట్టుకోవడం, వాటిని పరిష్కరించుకోవడం ద్వారా సుపరిపాలన అందించగలిగారు. దీంతో సుపరిపాలన అనే అంశంపై పెదతీనార్ల పంచాయతీకి అవార్డు లభించింది. ఎస్.నర్సాపురం సర్పంచ్ పల్లానాగమణి గ్రామంలో పేదరిక నిర్మూలన కోసం కృషి చేశారు. పంచాయతీలో జాబ్‌కార్డు కలిగిన వారికి వీలైనన్ని ఎక్కువ రోజులు పని కల్పించడం, పంచాయతీ నిధులు, 14, 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, వ్యవసాయ పనులపై ఆధారపడ్డ కూలీలకు ఎక్కువ పనికల్పించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పంట కాలువలు, చెరువుల పూడికతీత, పంచాయతీ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు వంటి పనులు చేపట్టారు. దీంతో పేదరిక నిర్మూలన అంశంపై ఈ పంచాయతీకి ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. పంచాయతీరాజ్ దివస్‌ను పురస్కరించుకుని ఇద్దరు సర్పంచ్‌లు ప్రతిభా పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే బాబూరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు, ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్డీ వెంకట నారాయణ అభినందనలు తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల ప్రోత్సాహం, జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవ స్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగామని అవార్డుకు ఎంపికైన సర్పంచ్‌లు పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లుల నమోదులో తేడా ఉందని నిరసన

మునగపాక: విద్యుత్ బిల్లుల నమోదులో తేడాలున్నాయని ఆరోపిస్తూ మునగపాకకు చెందిన విద్యుత్ వినియోగదారుడు ఎంవీవీఎస్ సత్యనారాయణ సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. మునగపాకకు చెందిన సత్యనారాయణకు 5285 సర్వీసు ఉంది. ఈ సర్వీసు ఆధారంగా సిబ్బంది బిల్లులు తీసేవారు. అయితే ఈ సర్వీసుపై విద్యుత్ వినియోగానికి, వచ్చే బిల్లుకు మధ్య తేడాలు రావడంతో తనకు న్యాయం చేయాలంటూ పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో నిరసనకు దిగారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఎక్కువ మొత్తంలో బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత ఏఈ గోపీని వివరణ కోరగా సంబంధిత సర్వీసుకు, బిల్లులకు కొంతమేర వ్యత్యాసాలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.



నిరసన తెలుపుతున్న వినియోగదారుడు

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎస్.రాయవరం: మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రామచంద్రమూర్తి తెలిపారు. ఎంపీపీ కోనలోవలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని సూచించారు. గత సమావేశంలో సమావేశం దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చిన సమస్యలను ఎంతవరకు పరిష్కరించారనే వివరాలు కూడా తీసుకురావాలన్నారు. అకారణంగా అధికారులు సమావేశానికి హాజరుకాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజారంజక పాలనకు ఇంటింటా మద్దతు



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : రాష్ట్రంలో ప్రజారంజక పాలన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు రాజు) అన్నారు. సోమవారం యలమంచిలి మున్సిపాలిటీ నెహ్రూనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ తో కలసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథ కాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి వెంటనే పథకాలు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే ఆదేశించారు. నెహ్రూనగర్ సచివాలయం పరిధిలో వలంటీర్లకు సుకుమారవర్మ ఆర్థిక సహాయంతో వాటర్ ప్రూఫ్ బ్యాగులు పంపిణీ చేశారు.

ముఠా కార్మికుల సమస్య పరిష్కారం



ముఠా కార్మికులు, రసూల్ కంపెనీ ప్రతినిధులతో ఎమ్మెల్యే కన్నబాబురాజు

రాంబిల్లి : రసూల్ పరిశ్రమ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ముఠా కార్మికుల సమస్య పరిష్కారమైంది. సోమవారం ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబురాజు) రసూల్ పరిశ్రమ ప్రతినిధులు రమేష్, నాగేష్‌లతో పాటు ముఠా కార్మికులు, సీఐటీయూ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఠా కార్మికులకు పాత పద్ధతిలో కూలీ రేట్లు చెల్లించేందుకు కంపెనీ ప్రతినిధులు అంగీకరించి ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్రావు, శ్రీను, విజయ్, సీఐటీయూ నాయకులు కోటేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయొద్దు

అచ్యుతాపురం(అనకాపల్లి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు కోరారు. సోమవారం అచ్యుతాపురం మండలంలోని గొర్లె ధర్మవరంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అక్కడి కూలీలతో మాట్లాడారు. ఏడాదికి 200కి పైగా పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు కల్పించాల్సిన వసతులను తగ్గిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్.రాము, రమణమ్మ, రమణమూర్తి, అప్పలనరసింహం, చిరంజీవి పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగనే సీఎం కావాలి



రాట్నాలపాలెంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాజు

కోటవురట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ఎలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మీరు లబ్ధి పొందారా..సంక్షేమ పథకాలతో మీరు సంతృప్తి చెందుతున్నారా..అయితే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉండండి.. అంటూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రాట్నాలపాలెంలో ఇంటింటికి ప్రభుత్వ పాలనపై ప్రశ్నలు వేశారు. ప్రతి చోటా మంచి స్పందన రావడంతో పాటు మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.అనిల్‌కుమార్, ఎంపీటీసీ వి.రాంబాబు, ఉప సర్పంచ్ జి.రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

26న తోటాడలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

మునగపాక : మండలంలోని తోటాడ గ్రామంలో ఈ నెల 26న ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) పర్యటన జరుగుతుందని సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం జరగనుందని సోమవారం విలేకరులకు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం, మూలపేట నుంచి తోటాడకు వచ్చే మార్గంలో త్రిమూర్తుల ఆలయం వద్ద నూతనంగా రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన అప్రోచ్ రోడ్డులను ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రారంభిస్తారన్నారు. ఇందుకు అవసరమయ్యే ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా!




పెదగుమ్ములూరు ప్లాట్లుకి అనుమతులు లేకుండా తరలించిన గ్రావెల్

ఎస్.రాయవరం : మండలంలో గ్రావెల్, మట్టి అక్రమ రవాణాదారులు పేట్రేగిపోతున్నారు. గ్రామాల్లో రియల్ ఎస్టేటు ప్లాట్లకి మంచి గిరాకీ పెరగడంతో ఇసుక అక్రమ రవాణా జోరు పెంచారు. పెద గుమ్ములూరు, గుడివాడ, రామయ్యపట్నం గ్రామాల్లో గ్రావె ల్ తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. రాత్రుళ్లు ఈ తవ్వకాలు మరింత జోరుగా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అదే క్రమంలో సర్వసిద్ధి, వమ్మవరం , కొరుప్రోలు తదితర గ్రామాల్లో , చెరువు మట్టి తరలించుకుపోయే వారు ఎక్కువ అయ్యారు. ఈ క్రమంలో ప్రతి రోజూ మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా దారులు పెద్ద ఎత్తున తరలించుకుపోతున్నారు. వీటిని అడ్డుకునేందుకు ఆయా శాఖలు అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇరిగేషన్, భూగర్భ గనులశాఖ అధికారులకు సమాచారం తెలిసినా వీటివైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, జగనన్న కాలనీల్లో పునాదులు కప్పుకోవడానికి తొట్టి మట్టి కావాలని వినతులు చేసుకున్నా లబ్ధిదారులకు ఇవ్వని అధికారులు అక్రమ రవాణాదారులకు మాత్రం కొమ్ము కాస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా నిలువరింపజేయాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

రిక్షా కార్మికులకు టోపీల పంపిణీ

పాయకరావుపేట : పట్టణంలో గల రిక్షా కార్మికులకు శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో టోపీలు, చెప్పులు పంపిణీ చేసినట్టు భజన మండలి కన్వీనర్ వై.శర్మ తెలిపారు. సత్యసాయిబాబా 12 వ ఆరాధన దినోత్సవం సందర్భంగా తుని, పాయకరావుపేట పట్టణాలకు చెందిన రిక్షా కార్మికులకు టోపీలు, ఆహార పొట్లాలను సరఫరా చేశామన్నారు.

అట్రాసిటీ కేసులో డీఎస్పీ విచారణ



లింగరాజుపాలెంలో విచారణ చేపడుతున్న డీఎస్పీ ప్రవీణ్‌కుమార్

ఎస్.రాయవరం : లింగరాజుపాలెంలో ఇరువర్గాల మధ్య జరిగిన వివాదంలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ సోమవారం విచారణ చేపట్టారు. గ్రామంలో ఈనెల 22న పద్మావతి, వీరన్నల ఇంటిదారి స్థలం విషయంపై వివాదం జరిగిందని, ఈమేరకు నమోదైన కేసులపై విచారణ చేపట్టినట్టు ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తకుండా 10 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం శాఖా గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు విమలనాయుడు, అచ్యుతా విద్యా సంస్థల అధినేత పల్లి శేషగిరిరావు సోమవారం ప్రారంభించారు. బాటసారులకు, గ్రంథాలయానికి విచ్చేసిన వారికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చురుగ్గా మా నమ్మకం నువ్వే జగన్



కె.వెంకటాపురంలో కార్యక్రమం చేస్తున్న సచివాలయ కన్వీనర్లు

కోటవురట్ల: ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకోవడం కోసం చేపట్టిన జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో చురుగ్గా జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. కె.వెంకటాపురంలో ఆదివారం రాత్రి పార్టీ నాయకులు గొల్లు చిట్టిబాబు, పైల నాని, అడిగర్ల రాజుబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారని వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు, పిల్లల బంగారు భవిష్యత్ కోసం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలు సత్వరం చేపట్టాలి



మట్లాడుతున్న జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఇళ్ల కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు సత్వరం చేపట్టాలని జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ అన్నారు. ఇంటి నిర్మాణానికి స్థలం మంజూరై, ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ సచివాలయం ఒకటి పరిధిలో గల లబ్ధిదారులతో స్త్రీ శక్తి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్లాను ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టి, సొంత ఇంటి కల నేరవేర్చుకోవాలన్నారు. ఇప్పటివరకు మంజూరైన ఇళ్లకు హౌసింగ్ అధికారులు నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ తూము నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సుపరిపాలనకు మద్దతు ఇవ్వండి



చినతీనార్లలో ఇంటింటికీ స్టిక్కర్లు అతికిస్తున్న దృశ్యం

నక్కపల్లి : మండలంలో పలు గ్రామాల్లో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. చినతీనార్లలో సర్పంచ్ ఎరిపల్లి మునలయ్య గృహసారథులు పిక్కిరాము, జగన్నాథపురంలో కన్వీనర్లు కరణం ఈశ్వరరావు, నారపు రెడ్డి కుమారి, కుంచా సురేష్, వేంపాడులో కన్వీనరు అయినంపూడి సురేష్‌రాజు, మొల్లి శ్రీను, దోసలపాడులో గండేపల్లి ప్రకాష్,పక్కుర్తి రమణ నెల్లిపూడిలో సర్పంచ్ సురేష్ వర్మ, తంగెళ్లకృష్ణ, రమణయ్యపేటలో కన్వీనర్ కర్రిశ్రీను, ముకుందరాజుపేటలో కన్వీనర్లు వియ్యపు శ్రీను, చొప్పాశ్రీను తదితరులు ఇంటింటికి తిరిగి ప్రజామద్దతు కోరారు. జగనన్న ప్రభుత్వంలో తమకు అన్ని పథకాలు అందుతున్నాయని, పింఛన్లు కూడా ఇంటికి తెచ్చి ఇస్తున్నారని, డ్వాక్రా రుణాలు మాఫీ అయ్యాయని, రైతు భరోసా డబ్బులు అందుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు.

కాలువ పూడికతీత పనుల పరిశీలన

పాయకరావుపేట : నేరేళ్ళ కాలువ పూడికతీత పనులను ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వై.ఆనంద్ పరిశీలించారు. పట్టణంలో ప్రధాన డ్రైనేజీ కాలువకు అనుసంధానంగా వున్న నేరెళ్ళ కాలువ ఎంతో కాలంగా పూడిక తీతకు నోచుకోలేదు. పంచాయతీ నిధులతో పూడికతీత పనులను చేపట్టారు. కాలువ పనులను సోమ వారం డీఈ పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.